# భారతీయ జనతా పార్టీ

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

డిసెంబరు 12, 2013

## లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీమతి సుష్మా స్వరాజ్, రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటన

ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా లోక్పాల్ బిల్లును డిసెంబరు 27, 2011 నాడు లోక్ సభ ఆమోదించింది. ఆ సదరు బిల్లు, లోక్ సభలో ఆమోదించిన ప్రకారం లోక్పాల్ ను ప్రభుత్వం నియమిస్తుంది, అది ప్రభుత్వ ఆధీనంలోనే పనిచేస్తుంది. ప్రభుత్వ అధీనంలో ఉన్న సి.బి.ఐ. దానికి పరిశోధన సంస్థగా పనిచేస్తుందని కూడా దానిలో చెప్పారు. ఆ బిల్లు దాని ప్రస్తుత స్తితిలో బీజేపికి ఆమోదయోగ్యం కాదు. ఈ బిల్లును రాజ్య సభ డిసెంబరు 29, 2011 నాడు చర్చించింది. ప్రతిపక్షాలు ఈ బిల్లుకు చాలా మార్పులు చేర్పులు చేయాలని సలహాఇచ్చాయి. ఒక వైపు ఆ మార్పులు చేర్పులకు ఎక్కువ మంది సభ్యులు సుముఖంగా ఉండగా, డిసెంబరు 29, 2011 నాడు రాజ్య సభ సమావేశాలకు నిరంతర వాయిదా ప్రకటించడం జరిగింది. ఆ తరువాత బిల్లును రాజ్య సభ సెలెక్టు కమిటీకి పంపడం జరిగింది, దానికి కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ సత్యవ్రత్ చతుర్వేది అధ్యక్షత వహించేవారు. సెలెక్టు కమిటీ చాలా సమావేశాలను నిర్వహించిన తరువాత దాని నివేదికను డిసెంబరు 23, 2012 నాడు రాజ్య సభకు సమర్పించింది. అప్పటి నుండి ఆ బిల్లు రాజ్య సభలో మిగులు అంశంగానే కొనసాగుతున్నది. రాజ్య సభ నిర్వహణ ప్రక్రియకు సంబంధించిన నియమం 91 క్రింద సెలెక్టు కమిటీ తమ నివేదికను రాజ్య సభలో ప్రవేశపెడుతుంది. కానీ దానిని రాజ్య సభ మాత్రమే మార్పులు చేయడంగానీ, ఆమోదించడంగానీ చేయగలదు. స్టాండింగ్ కమిటీ సమర్పించిన నివేదికపైనే మాత్రమే ప్రభుత్వం తమ మార్పుల ప్రతిపాదనలను సమర్పించ వచ్చు.

బీజేపి అభిప్రాయానికీ, సెలెక్ట్ కమిటీ అభిప్రాయానికీ కొన్ని విషయాల్లో విబేధం ఉన్నప్పటికీ, చాలా అంశాలపై రెండింటికీ ఏకాభిప్రాయం ఉన్నట్టు బీజేపి భావిస్తున్నది. ఎక్కడైతే సెలెక్ట్ కమిటీ నిర్ణయాలపై ఏకాభిప్రాయం ఉన్నదో, వాటిని రాజ్య సభ ముందుకు తీసుకెళ్ళాలి. ఇప్పటికే పార్లమెంటులోని ఉభయ సభల్లోను, సెలెక్ట్ కమిటీలోనూ ఈ విషయాలను చాలా సార్లు చర్చించామuగనుక, సెలెక్ట్ కమిటీ నివేదికలోని ఏకాభిప్రాయం పొందిన అంశాలను వెంటనే రాజ్య సభలో ఆమోదించి ఆ తరువాత లోక్ సభకు పంపాలనీ

బీజేపి ప్రతిపాదిస్తున్నది. ఇప్పట్లో పార్లమెంటుపై, భారత దేశంలోని సామాజిక జీవనంపై విశ్వాసం పెంచేందుకు సెలెక్ట్ కమిటీ చేసిన సూచనల్లో ఏకాభిప్రాయం సాధించిన వాటిని వెంటనే ఆమోదించడం అవసరం.

సమాజ్వాది పార్టీ, బి.ఎస్.పి. లు తరచుగా సభకు ఆటంకం కలిగిస్తున్నాయి. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఈ పార్టీలు అల్పసంఖ్యాక ప్రభుత్వం మనుగడను కాపాడుతూ వస్తున్నాయి. ఈ పార్టీలు సభకు భంగం కలిగించడం (అది ప్రభుత్వం తరపున వారు చేస్తున్నారని మా విశ్వాసం) కొనసాగినప్పటికీ, లోక్పాల్ బిల్లు చాలా కాలంగా మిగిలు కార్యాచరణగా కొనసాగుతున్నదిగనుక, యు.పి.ఎ., ఎన్.డి.ఎ. లు కలిసి సెలెక్ట్ కమిటీలో ఏకాభిప్రాయం సాధించిన అంశాలతో ఏకగ్రీవంగా లోక్పాల్ బిల్లును ఆమోదించాలి. ఇప్పుడు ఈ ప్రతిపాదనకు స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రభుత్వం సెలెక్ట్ కమిటీ ఏకాభిప్రాయంతో ఆమోదించిన అంశాలను తారుమారు చేయాలనీ ప్రయత్నించినా, లేక దాని మిత్ర పక్షాలు సభకు అంతరాయం కలిగించదాన్ని చేస్తాను సమర్ధిస్తూ నిర్ణయం తీసుకొన్నా, దానిని బట్టి ప్రభుత్వానికి లోక్పాల్ బిల్లుపై పెద్దగా సుముఖత లేదని బహిర్గతం అవుతుంది. మేము ఈ బిల్లును చర్చ లేకుండా ఆమోదించ డానికి సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటిస్తున్నాము.

**(ఆర్.కె. సిన్హా)**

**కార్యదర్శి, బీజేపి పార్లమెంటరీ పార్టీ**